క్లుప్తంగా

చిత్ర లేఖన పోటీలు



చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

కడప కల్చరల్: జాతీయ గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా కడప నగరంలోని మున్సిప ల్(మెయిన్) హైస్కూల్‌లో చిన్నారులకు చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. సబ్ జూని యర్లు, జూనియర్లు, సీనియర్లకు వేర్వేరుగా పోటీలు జరిగాయి. 20 పాఠశాలల విద్యార్థులు పాల్గొని రంగు రంగుల బొమ్మలు గీస్తూ మురిసి పోయారు. గ్రంథాలయ సంస్థ కార్య దర్శి అమీరుద్దీన్ పోటీలను పర్యవేక్షించారు. ఈ నెల 20న విజేతలకు స్థానిక సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో బహుమతులు అంద జేస్తామని ఆయన తెలిపారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

కడప వైఎస్ఆర్ సర్కిల్: రాయలసీమలోని వివిధ సంస్థలను అమరావతికి తరలించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆర్‌సీపీ నగర కార్యదర్శి మక్బూల్ బాషా, కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ ఓ ప్రకటనలో తెలి పారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులతో నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఉదయం 11 గంటలకు సమా వేశం ఉంటుందని తెలిపారు.

నేటి నుంచి ఆధార్ శిబిరం

వల్లూరు (చింతకొమ్మదిన్నె): చింతకొమ్మ దిన్నె గ్రామ సచివాలయంలో ఈనెల 19 నుం చి 22 వరకు నాలుగు రోజులపాటు ఆధార్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కుళ్లాయి బాబు తెలిపారు. ఆధార్ కేంద్రంలో 0 నుంచి 5 సంవత్సరాల వారికి ఆధార్ అప్‌డేట్ చేయడం ,ఆధార్ కార్డులో ఫొటో, చిరునామా మార్పు చేయడం, ఫోన్ నంబర్ లింక్ చేయడం, వేలి ముద్రలు అప్‌డేట్ చేయడం వంటి సేవలు అందిస్తారన్నారు.

నగరంలో పేదలకు ఇంటి స్థలం కేటాయించాలి



నగరంలోని సచివాలయం వద్ద ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

కడప వైఎస్ఆర్ సర్కిల్: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు నగరంలో రెం డు సెంట్ల ఇళ్ల స్థలం కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ నగరంలోని వివిధ సచివాలయాలు, వార్డు కార్యాలయాల వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంట్, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా ఇంటి నిర్మా ణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. పట్టణాల్లో, గ్రామాల్లో నివాస యోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాం తాలను గుర్తించాలన్నారు. పట్టణాల్లో సెంటు పట్టా ఉన్నవారు 2 సెంట్ల కొరకు, దరఖాస్తు చేయాలని, ఇళ్లస్థలాలు లేనివారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎస్.వెంకటశివ, గంగా సురేష్, మల్లి కార్జున, శంకర్‌నాయక్, భాగ్యల క్ష్మి, బ్రహ్మం, నారాయణ పాల్గొన్నారు.

అమ్మవారికి అలంకారం



భవానీ మాతకు చేసిన అలంకారం

వల్లూరు : మండలంలోని పలు శివాలయాలలో శివ పార్వతులను, వినాయకుని , నంది వాహనాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. వల్లూరులోని శ్రీ భవానీ శంకర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. శ్రీ చక్ర సహిత భవానీ మాతకు వివిధ రకాల పండ్లతో చేసిన అలం కారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్దపుత్త, పెద్ద లేబాక, అంబవరం, పైడికాలువ, తప్పె ట్ల, గంగాయపల్లె తదితర గ్రామాలలోని శివా లయాలలో ఈశ్వరునికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకాలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిచారు.

వైభవంగా నిత్యపూజ స్వామి కల్యాణం

సిద్దవటం : సిద్దవటం గ్రామ సమీపంలోని లం కమల్ల అడవుల్లో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి ఆలయంలో, కపర్థీశ్వర స్వామి ఆలయంలో మూడవ కార్తిక సోమవారాన్ని పురస్కరించు కొని శివ పార్వతుల ఉత్సవమూర్తులకు వైభ వంగా కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా శివ పార్వతుల ఉత్సవ మూర్తులను అలంకరించి వేదికపైకి చేర్చారు. స్వామివారికి కల్యాణ మహోత్సవంలో భాగం గా శ్రీ నిత్యపూజ స్వామి ఆలయంలో స్వామి వారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంక ణాధారణ, జీలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు వంటి పూజా కార్యక్రమాలను వేదపండితులు సుబ్రమణ్యం శర్మ, ప్రదీప్‌శ ర్మలు జరిపారు. అనంతరం వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ క్రతు వును పూర్తి చేశారు. రాత్రి ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి ఆలయ ఆవరణలో ఊరేగిం చారు. అలానే మహిళలు కార్తిక దీపాలను వెలి గించారు. భక్తులకు అన్నదానం చేశారు.

శంభో హరహర....శంకర



మృత్యుంజయేశ్వరస్వామి



కడప నగరంలో భక్తితో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు



సోమేశ్వరస్వామి

కడప కల్చరల్ : శివుడు అభిషేకప్రియుడు. కార్తిక మాసంలో మూడో సోమవారం అభిషేకాలు నిర్వ హిస్తే కరుణించి వరమిస్తాడని భక్తుల విశ్వాసం. అం దుకే నగరంలోని పలు ఆలయాల్లో భక్తులు పోటె త్తారు. ఏపీహెచ్‌బీ కాలనీలోని కోదండరామా లయం ప్రాంగణంలో దాదాపు రెండున్నర గంటల పాటు వందలాది మంది భక్తులు స్వయంగా స్వామిని అభిషేకించే అవకాశం కల్పించారు. కడప నగరంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అర్చ కులు గోపికృష్ణశర్మ, మురళీకృష్ణశర్మ ఆధ్వర్యంలో శివుడిని అభిషేకించి ఆ తీర్థాన్ని భక్తులకు ప్రసా దంగా అందజేశారు. స్థానిక మృత్యుంజయేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 4 గంటల నుంచి స్వామికి అభిషేకాలు నిర్వహించారు.మోచంపేట ప్రసన్న విశ్వేశ్వరస్వామి, దేవునికడప సోమేశ్వర స్వామి, నబీకోట, ప్రకాశ్‌నగర్‌లోని అమరేశ్వర స్వామి, గడ్డిబజారు శివాలయాల్లోనూ అభిషేకాలు, సాయంత్రం ఆకాశ దీపార్చన నిర్వహించారు.

కమలాపురం: మండలంలోని పాతాళ సోమేశ్వరాల యంలో ఆలయ అర్చకులు, వేద పండితుల మం త్రోచ్ఛారణలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామి వారిని, పార్వతి దేవిని ప్రత్యేక అలం కరణలో తీర్చిదిద్దారు. మండలంలోని టి.చదిపిరాళ్ల, గంగవరం, సంబటూరు, కుంట, కోగటం, మీరా పురం, రామాపురం, పెద్దచెప్పలి, దాదిరెడ్డిపల్లె తది తర గ్రామాల్లో వెలసిన శివాలయాలు భక్తులతో కిట కిట లాడాయి. మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలి గించి, పరమ శివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో శివాలయాలన్నీ శివ నామ స్మరణతో మార్మోగాయి.

పుష్పగిరిలో.. భక్తుల అభిషేక పూజలు



పుష్పగిరి కొండపైన శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ఆలయ ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వల్లూరు : పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో తెల్లవా రుజాము నుంచే భక్తులు పెన్నా నదిలో స్నానాలు ఆచరించి కొండపై గల శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి, సంతాన మల్లేశ్వర, సాక్షి మల్లేశ్వర స్వామి ఆలయా లలో విశేష పూజలు నిర్వహించారు. సంతాన మల్లేశ్వర స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు నదితో బాటు ఆలయ ధ్వజ స్తంభం వద్ద , ఆలయ ప్రాంగ ణంలో భక్తి శ్రద్ధలతో దీపాలను వెలిగించారు. పుష్ప గిరి గ్రామంలోని వైద్యనాథ స్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. కామాక్షీ దేవి ఆలయం లో అమ్మవారికి, శ్రీ చక్రానికి కుంకుమార్చనలు చేశారు. త్రికుటేశ్వర స్వామి, ఉమా మహేశ్వర స్వామి , భీమేశ్వర, భీమ లింగేశ్వర స్వామి ఆల యాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలను నిర్వహించారు.

ఎట్టకేలకు ప్రమాద సూచికల ఏర్పాటు

పుష్పగిరి వద్ద పెన్నా నదిలో భారీ ప్రవాహం కార ణంగా ఏర్పడిన సుడి గుండాలు ప్రమాదకరంగా మారాయి. కార్తీక పౌర్ణమి రోజు కడపకు చెందిన గణేష్ అనే యువకుడు నీటిలో మునిగి మృతి చెం దాడు. ఈ నేపథ్యంలో స్థానిక యువకులు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి తమ సొంత నిధులతో నదిలో లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాన్ని సూచిస్తూ రిబ్బన్‌లతో ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు.

పొలతలలో పోటెత్తిన భక్తజనం

పెండ్లిమర్రి: జిల్లాలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రాల్లో ఒక టైన పొలతల క్షేత్రానికి మూడవ కార్తీక సోమవారం భక్తులు జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం స్వామివారికి గణపతి పూజ, ఆకుపూజ, మహా మంగళహారతి, కుం కుమార్చన వంటి కార్యక్రమాలు వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తెల్లవారుజాము నుం చే భక్తులు ఆలయ ఆవరణంలో కార్తీక దీపాలు వెలి గించి శ్రీమల్లేశ్వరస్వామి, పార్వతీదేవి, అక్కదేవ తలు, పులిబండెన్న స్వాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మల్లేశ్వరస్వామి, పార్వ తీదేవి అమ్మవారి ఊరేగింపు అక్కదేవత గుడి వరకు వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల కల్యాణానికి ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి, చైతన్య దంపతులు పట్టు వస్త్రాలు తీసుకువచ్చారు.

విద్యా వ్యవస్థలో సమస్యలు సృష్టించవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న మేకల శివార్జున

కడప ఎడ్యుకేషన్: విద్యా వ్యవస్థలో సమస్యలను సృ ష్టించడం మంచిది కాదని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శివార్ధన పేర్కొన్నారు. కడప ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సం ఘం కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పనివేళలను ప్రభుత్వం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచడం సరికాదన్నారు. పనివేళల పెంపు విద్యార్థుల మానసిక స్థితిపై ప్రభావం చూపే అవ కాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఐఆర్ ఇస్తామని, పీఆర్సీ ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చినా ఇప్పటి వరకూ పట్టించుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో డీఎలు ఇస్తుంటే రాష్ట్రంలో ఉపాధ్యాయు లకు మొండి చేయి చూపుతున్నారన్నారు. సమస్య లను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే ఆం దోళన కార్యక్రమాలు చేపట్టడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శేషగిరిరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ బాబు, మేంద్రగుత్తి గం గరాజు జిల్లా కార్యదర్శి రాజబాబు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

- నగరపాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ మనోజ్‌రెడ్డి

కడప కార్పొరేషన్: ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని నగరపాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలోని వీసీ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం కమిషనర్ మాట్లా డుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయ పద్ధ తిలో పరిష్కరించాలన్నారు. మొత్తం 28 అర్జీలు రాగా, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి-13, టౌన్ ప్లానింగ్‌కు 6, రెవెన్యూకు 6, హెల్త్ విభాగా నికి 3 వినతులు వచ్చాయన్నారు. సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ ఆయా విభాగాల అధిప తులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ రాం బాబు, ధనలక్ష్మి, నారాయణస్వామి, చంద్రశేఖర్, మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ, దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా, మేయర్ సురేష్ బాబు

వల్లూరు: మండల పరిధిలోని దుగ్గాయపల్లె గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి, గ్రామ దేవత గంగమ్మ తల్లి ఆలయాల్లో మూడు రోజులుగా జరుగుతున్న విగ్రహ ప్రతిష్టా మహోత్స వాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఏపీఎస్ ఆర్‌టీసీ మాజీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి, మాజీ జెడ్పీటీసీ, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి దంపతుల పర్యవేక్షణలో జరుగుతున్న ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా వేద పండితులు విజయ్ భట్టర్ ఆధ్వర్యంలో వేద పండిత బృందం తెల్లవారుజామున 3 గంటల నుం చి రెండు ఆలయాల్లో యంత్ర ప్రతిష్టాపన కార్య క్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ గంగమ్మ తల్లి, గణపతి, దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జరిపారు. రెండు ఆల యాల్లో శిఖర కలశ స్థాపన కార్యక్రమాన్ని చేప ట్టారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని, దత్తాత్రేయ స్వామిని దర్శిం చుకుని పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సంత ర్పణ, రాత్రి దీపోత్సవాన్ని నిర్వహించారు.

పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం, మేయర్

విగ్రహ ప్రతిష్టా మహోత్సవాల్లో భాగంగా మాజీ డిప్యూటీ సీఎం ఎస్‌బి అంజద్ బాషా, కడప నగర మేయర్ సురేష్ బాబు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ సలహాదారు, రాజోలు వీరారెడ్డి, మాజీ ఉద్యాన సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డితో పాటు పలువురు నేతలు శ్రీ గంగమ్మ తల్లిని, దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

ఉరుసుకు పోటెత్తిన జనం



దర్గాకు పోటెత్తిన జనం



అమీన్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మహిళలు, చిన్నారులు



విద్యుద్దీపాలతో కళకళలాడుతున్న దర్గా, సమీపంలో భక్తుల సందడి

అవిచ్ఛిన్నంగా పరిఢవిల్లుతూ సర్వమతాల సంస్కృతికి ప్రతీకగా వెలుగొందుతోంది కడప పెద్ద దర్గా (అమీన్ పీర్ దర్గా). మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ దర్గాను హిందూ, ముస్లిం, క్రైస్తవులు నిత్యం పెద్ద ఎత్తున దర్శించుకుని ప్రార్థ నలు నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక సంపదకు, భక్తి శ్రద్ధలకు నిలయమైన కడప నగరంలోని అమీన్‌పీర్ దర్గాను దర్శిస్తే తమ కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

– సాక్షి సీనియర్ ఫొటోగ్రాఫర్, కడప

మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఎంపిక



ఆఫర్ లెటర్స్ అందజేస్తున్న డా.వి.సలీంబాషా

వైవీయూ: కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్ కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం బీకాం జనరల్ విద్యార్థులు ఎం.నీరజ, ఎస్.హీనా టీసీఎస్ కంపెనీలో ఉద్యోగా లకు ఎంపికయ్యారు. కంపెనీ నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మేనేజ్‌మెంట్ రౌండ్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల్లో వారు ప్రతిభ కన బరచి ఆఫర్ లెటర్ అందుకున్నారు. తమకు ఉద్యోగాలు రావడం ఎంతో ఆనందాన్నిస్తోందని ఎంపికైన విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.వి.సలీంబాషా, జేకేసీ కోఆర్డి నేటర్ పి.సుజాత, పి.వరప్రసాద్, కె.మంజుల ఎంపికైన వారిని అభినందించారు.

యువ ఉత్సవ్‌లో ఏఎఫ్‌యూ విద్యార్థి ప్రతిభ



విద్యార్థి మనోజ్‌ను అభినందిస్తున్న ఏఎఫ్‌యూ వీసీ ఆచార్య జి.విశ్వనాథకుమార్

ఏఎఫ్‌యూ: నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఈ నెల 16న నిర్వహించిన యువ ఉత్సవ్ కార్యక్రమంలో డా. వైఎస్సార్ ఏఎఫ్‌యూ యానిమేషన్ విభాగం విద్యార్థి సి.హెచ్.మనోజ్‌కు మొబైల్ ఫొటోగ్రఫీ విభాగంలో ప్రథమ స్థానం లభించింది. ఈ సంద ర్భంగా వీసీ ఆచార్య జి.విశ్వనాథకుమార్ విద్యార్థిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పాఠశాలకు, విద్యా సంస్థకు ఖ్యాతి తేవాన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఎన్.రాజేష్‌కుమా ర్‌రెడ్డి, డా. పరమశివమ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా వరలక్ష్మి, అధ్యాపకులు సుజాత, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పరిశోధన రంగంలో ఏఐ పాత్ర కీలకం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్

వైవీయూ: రసాయనశాస్త్ర పరిశోధనా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాత్ర ఎంతో కీలకమని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్ అన్నారు. డీబీటీ స్టార్ కాలేజ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అప్లికేషన్స్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ కంప్యూటేష నల్ స్టడీస్ అంశంపై అంతర్జాతీయ వెబినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లా డుతూ రానున్న రోజుల్లో శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఏఐ గేమ్ చేంజర్ కానుందన్నారు. డా.నాగప్రసాద్ రెడ్డి (ఇజ్రాయిల్), డాక్టర్ వీరమోహన్‌రావు (లం డన్) వర్చువల్ విధానంలో రసాయనశాస్త్ర పరిశో ధనా రంగంలో వస్తున్న మార్పులు, టెక్నాలజీ విని యోగంపై ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.రమేష్ సదస్సు కన్వీనర్ డా.రామ చంద్ర, డా.రాజేశ్వరి, డీబీటీ స్టార్ కోఆర్డినేటర్ డా.వై.సావిత్రి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతకు సత్కారం



విజయలక్ష్మిని సన్మానిస్తున్న అధ్యాపకులు

వైవీయూ: కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్ కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయురా లిగా పురస్కారం అందుకున్న డాక్టర్ జి.విజయల క్ష్మిని అధ్యాపకులు సోమవారం ఘనంగా సత్కరిం చారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.వి.సలీంబాషా మాట్లాడుతూ కళాశాలల ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, విద్యార్థి సంఘం ఉపా ధ్యక్షురాలిగా, ఆర్థికశాస్త్ర విభాగాధిపతిగా చక్కటి సేవలందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి చేతుల మీదుగా పురస్కారాన్ని అందు కోవడం అభినందనీయమన్నారు. అనంతరం పలు వురు అధ్యాపకులు ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎం.వీరభ ద్రయ్య, డా.షాజియా, డా.శచీదేవి, డా.గురుమోహ న్‌రెడ్డి, డా.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండు చేరాలంటే.. మురుగులో నడవాలంతే

కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండులో మురికి నీరు రోజుల తరబడి నిలబడి ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. వర్షం వచ్చిన సంద ర్భంలో నీరు బస్టాండు ప్లాట్‌ఫారం వద్ద నిలబడి పోతోంది. అయితే ప్రస్తుతం ఎలాంటి వర్షం కురవకపోయినా నీరు కనిపిస్తోంది. ప్రయాణి కులు బస్టాండులోకి వెళ్లేందుకు, వచ్చేందుకు పడ రానిపాట్లు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నీటిని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

– కడప కోటిరెడ్డిసర్కిల్



పేదలకు స్థలాలు కేటాయించండి

వల్లూరు(చింతకొమ్మదిన్నె): నిరుపేదలకు ఇంటి స్థలాల కేటాయింపు కోసం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో చింతకొమ్మదిన్నె సచివాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి సుబ్రహ్మణ్యం, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పేద లకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం కోసం కేటాయిస్తామని హామీ ఇచ్చింద న్నారు. అధికారంలోకి వచ్చి అయిదు నెలలు దాటినా ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు నాని, వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు శివ, బాషా అధిక సంఖ్యలో అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

బోదకాల నిర్ధారణకు రక్త నమూనాల సేకరణ

సిద్దవటం: బోదకాలు వ్యాధి నిర్ధారణకు రక్త నమూనాలను సేకరించినట్లు మాధవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ తెలిపారు. మండలం లోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని ఎస్‌కేఆర్ నగర్‌లో, పి.కొత్తపల్లె పీహెచ్‌సీ పరిధిలోని కమ్మపాలెం గ్రామాల్లో సోమవారం సాయంత్రం రక్త నమూనా సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బోదకాలు వ్యాధి నిర్ధారణకు మాధవరంలో 304 మందికి రక్తనమూ నాలు సేకరించామన్నారు. పి. కొత్తపల్లె పీహెచ్‌సీ పరిధిలోని కమ్మపాలెంలో 302 మందికి రక్త నమూనాలే సేకరించారని డాక్టర్ రంగలక్ష్మి తెలిపారు. ెం, ఆశ వర్కర్ ఇమాంబీ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా బండలాగుడు పోటీలు

ఖాజీపేట : కార్తీకమాసం మూడవ సోమవారం పురస్కరించుకుని నాగనాథే శ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో 20 జతల ఎద్దులు పాల్గొన్నాయి. రాత్రి 8 గంటల వరకూ ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. మొదటి బహుమతి రూ. 50 వేలును అలంఖాన్ పల్లెకు చెందిన రెడ్డిచర్ల వెంకటరామిరెడ్డి, రెండవ బహుమతిని చెన్నూరు మండలం మేడా వంశీధర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన చంటన్న ఎద్దులు గెలు చుకున్నాయి. రెండవ బహుమతిని ఇద్దరు యజమానులకు సరి సగం అందజే శారు. మూడవ బహుమతి రూ. 30 వేలు అనంతపురం జిల్లా అక్కంపల్లె గ్రామానికి చెందిన కోసపల్లి ఇంద్రారెడ్డి, కడప రూరల్‌కు చెందిన రుకవారిపల్లె గ్రామానికి చెందిన బొజ్జ విద్యా ఓబుల్‌రెడ్డి, నాలుగో బహుమతి రూ. 20 వేలు కైవసం చేసుకున్నారు. మైదుకూరు గ్రామం పోతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మూలె లక్ష్మిరెడ్డి, ఐదవ బహుమతి రూ. 10 వేలు దక్కించుకున్నారు. ప్రొద్దు టూరుకు చెందిన సాయి భరత్‌రెడ్డి, ఆరో బహుమతి రూ. 5వేలు, పెండ్లిమర్రి మండలం తిప్పిరెడ్డిపల్లెకు చెందిన విశ్వనాథరెడ్డి, చెన్నూరు మండలం ఓబుల వారిపల్లెకు చెందిన సానపరెడ్డి సతీష్‌రెడ్డి ఎద్దులు గెలుపొందాయి. గెలిచిన ఎద్దుల యజమానులకు బహుమతి ప్రదానం చేశారు.